# ఇట్లా వుంటే

వ్యాన్ నయాపూల్ దగ్గర్కి రాగానే, ట్రాఫిక్ పోలీసు విజిల్ ఊది ఆపి చాదర్‌గాట్ వైపు వెళ్లమని చేయిపూపుతు సైగచేశాడు.

" ఉదయం పత్రికలో వచ్చిందికదా పాత బస్తిలో కర్ఫ్యూ అని, అందుకే అటు పోనీయ్యటం లేదు" టీచర్.

" అంటె చార్‌మినార్ చూడడం కుదురదన్నమాట" అన్నాడు డ్రైవర్.

" అంతెకదా, కర్ఫ్యూవుంటె ఎట్లావెళ్లేది" టీచర్.

విద్యార్థులు నిరాశగ చూస్తు వుండిపోయారు.

వ్యాన్ సాలార్‌జంగ్ మ్యూజియం ముందుకొచ్చి ఆగింది. అందరు దిగి చింతచెట్టుకింద కొంత సేపు నిలుచన్నారు. ఈలోపు జామకాయల తోపుడు బండివాడొచ్చాడు. అందరు జామకాయలు కొనుకుని కొంతసేపు తింటునిలుచున్నారు. ఆ తరువాత సాలర్‌జంగ్ మ్యూజియం మూసివున్నది చూసి " ఇక వెడదాం" అంటు వ్యాన్‌లో కూర్చున్నారు.

" సార్, హైద్రాబాదు పాతబస్తిలో ఎప్పుడు గొడవలు, కర్ఫ్యూలు" అన్నాడు శర్మ.

" జనంలో రోజురోజుకు తోటి వారిని ప్రేమించే గుణం కొంత తగ్గిపోతుంది. దానిని ఆసరాగా తీసుకుని దేశద్రోహులు కొంత అలజడిని సృష్టిస్తున్నారు. మొత్తంమీద అమాయకులు బలైపోతున్నారు."

వ్యాన్ చాదర్‌గాట్ పక్కమ్మటి మలక్‌పేట వైపు వెడుతువుంది. ఎదురుగ రోడ్డు పక్కన ఓ భవన నిర్మాణం జరుగుతువుంది. అందుకోసం తెచ్చి, కుప్పలుగా పోసిన యిసుక కంకర రోడ్డుమీద ఎక్కువ బాగాన్ని పరుచుకుని వుండి రాకపోకలకు ఆటంకంగావుంది. వ్యానును దాటేసి, పోయిన ఓ స్కూటర్ ఇసుకరాసిలో కూరుకపోయి స్కూటరిస్ట్ పడిపోయాడు. ఈలోపు వ్యాన్ కంకరకుప్ప మీద కదలక ఆగిపోయింది. అక్కడ ఎవరిపని వారు చేసుకుంటు పోతున్నారె తప్ప పడుతున్న వారిని

"ఇదద్ర మన వాళ్ల సివిక్ సెన్స్. తన పనిచూసుకుంటారెతప్ప, వాళ్ళవల్ల ఇతరులకు జరిగే ఇబ్బందిని పట్టించుకోరు" అన్నాడు టీచర్.

" ఎట్లనో అట్ల కంకరను దాటొచ్చుగాని, ఆఇసుక కుప్పలను దాటలేము సార్,టైర్లు దిగబడతయి" అన్నాడు డ్రైవర్. అది విని క్లీనర్ కిందికి దిగి -

" అవునండి, వెనక్కు మలుపుకోవాలి లేదా ఈ కుప్పలను పక్కకు గుంజాలి" అన్నాడు.

అది విన్న విద్యార్థులు కిందికి దిగారు.

"ఇట్ల రోడ్డు మధ్యన పోస్తె, వచ్చి పోయెవాళ్లకు ఇబ్బంది అనె విషయం ఈ యింటాయనకు తెలియదా" అన్నాడు క్లీనర్‌తో మూర్తి.

" ఈయన ఒక్కడేకాదు ఇట్లాంటోళ్లు చాలమందున్నరు, గళ్లికొకడు ఎల్తడు. వాళ్లు తమ పనెల్లిందే చూస్తరు కాని యితరులకు ఇబ్బంది గురించి ఆలోచించరు" అన్నాడు క్లీనర్.

" అందుకొండి అక్కడున్న తటల్బు పారలు తలోటి అందుకోండి, పక్కకు గుంజండి"అన్నాడు ముందుక్లినర్, ఆ తరువాత విద్యార్థులు తట్టలు పారలందుకుని, ఇసుక - కంకరను కడుతువున్న ఇంటివైపు లాగి రోడ్డు క్లియర్ చేశారు.

అప్పటికె వాకిట్లోకొచ్చి నిలుచున్న ఇంటి ఓనర్‌తో -

" మొత్తం రోడ్డుమీదె పోశారు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కదా," అన్నాడు టీచర్.

" అంటె ఇల్లు కట్టుకోవద్దంటర" అంటు పళ్లలో పుల్లను గుచ్చుతు అన్నాడు. అప్పుడే భోజనం చేసినట్టుంది.

" కట్టుకోవద్దని ఎవరంటున్నారు"

" మరికట్టుకుంటున్నపుడు మరి యిగ యాడపోసుకోవాలె"

" నేను పక్కకే పోయమన్న అలారోడ్డుమీద గట్ల పోసిండు ఆన్ని అడుగు' ' అన్నాడు మళ్ళి తానే.

"మీరు దగ్గరుండి పక్కకు పోయించవల్సింది. ఇప్పుడు మాముందటే ఓ స్కూటరిస్ట్ పడిపోయాడు. మా వ్యాన్ వెళ్లనట్టుంది"

" మరినేనేమి చేయ్య . మీరెగట్ల సుట్టు తిరిగి ఎనకనుండి పోంఢ్రి".

"అయిన సాఫ్ జేసింఢ్రుగద. ఇగ పోంఢ్రీ జగడమెందుకు"

" జగడం ఏం చెయ్యం పోతం కాని, యిట్లా మరొకసారి పొయ్యొద్దని మీకు గుర్తు ఉండడానికి చెపుతున్నాం"

" గుర్తుంటదిగాని పోంఢ్రి, నాకు గుర్తుంటె ఏంలాభం నడిరోడ్డున పోసేటోల్లకు గుర్తుండాలే" అంటు లోపలికి నడిచాడు.

తట్టలు పారలు ఎక్కడివి అక్కడపెట్టి అందరు వ్యాన్ ఎక్కి కూర్చున్నారు. వ్యాన్ కదిలింది.

" మనం ఏంచెప్పిన చెమిటోని ముందు శంకువూదినట్టె" అన్నాడు డ్రైవర్.

" అవును ఆయన అన్నట్టు పోసేటోనికి కూడ బుద్ధుండాలి. మరి నడిరోడ్డులో కాకుండా కాస్త పక్కకు పోస్తె, సరిపొయ్యేది" అన్నాడు. టీచర్.

" వొచ్చెరాకడే వున్నదివున్నట్టుగ గుమ్మరించే దానికన్న కాస్త లారీని రివర్స్ తీసుకుని, మళ్లి ముందుకొచ్చెటప్పుడు పక్కకు తీసుకుని, గుంజితె పక్కకు పడేదే" అన్నాడు క్లీనర్.

"ఆ లారీమీద క్లీనర్ వున్నాడో లేడో" అంటు నవ్వాడు డ్రైవర్.

" వున్నాలేకున్న అట్లాంటి విషయాలు పట్టించుకోరులే తనపని గడిస్తేచాలు. ఆ తరువాత ఏమన్న కాని ఏటన్న పోని". టీచర్.

" అవును చాలచోట్ల యిట్లాగే ఎవ్వరికి ఆ తరువాత జరిగెదాని గురించి ఆలోచించరు"

" ప్రతి మనిషి తన పనిని తాను చేసుకుంటు ఇతరుల పనులకు అడ్డుకోని విదంగ నడుచుకుంటే సమస్యలే వుండవుకదా" అన్నాడు టీచర్.

అవును అన్నట్టు చూశారు విద్యార్థులు.

" అలానడుచుకోవడానికి ఒకింత ఆలోచన, మరికొంత ఆచరణ, పట్టి - విడుపుల మనస్తత్వం వుంటె చాలు ఏగొడవలు వుండవు" అన్నాడు టీచర్.

అవును సార్ అన్నట్టు చూశారు విద్యార్థులు.

ఈలోపు వ్యాన్ చాదర్‌ఘట్ చౌరస్త దాటి మలక్‌పేట వైపు పరుగెడుతువుంది.

***